అంబర్‌పేటలో అభివృద్ధి పరుగులు

- కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల కల్పన
- దుర్గానగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 29 : అంబర్‌పేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని డివిజన్ల వ్యాప్తంగా కోట్లాది రూపాయల వ్యయంతో ప్రణాళికా బద్ధంగా చేపడుతున్న అభివృద్ధి పనులతో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ దుర్గానగర్‌లో రూ. 60 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనీజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజవకర్గ వ్యాప్తంగా భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తున్నామని అన్నారు. ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు బస్తీలు, కాలనీలు అనే తేడాలేకుండా అంతర్గత రహదారులను అద్దంలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. దీంతో పాటు మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ప్రక్షాళన, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు వంటి పనులను విస్తృతంగా చేపడుతున్నామని చెప్పారు. అనంతరం ఆయన బస్తీలో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులతో పాటు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అభివృద్ధి పనులు ప్రారంభం

గుడిమల్కాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో బీజేపీ నాయకులు దేవర వంశీ తదితరులు

కార్వాన్, జనవరి 29 : కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నదని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో సీవరేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులతో పాటు ఫుట్‌పాత్ నిర్మాణ పనులను ఆయన సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు దేవర వంశీతో పాటు దేవర శ్రీనివాస్, సి. గంగాధర్, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

దయానంద్‌గౌడ్‌కు నంది అవార్డు

అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అందజేసే నంది అవార్డును 2024 గాను రాజేంద్రనగర్‌కు చెందిన సినీ నిర్మాత గజగొని దయానంద్‌గౌడ్‌కు అందజేసింది. సంస్థ ప్రతినిధులతో పాటు దైవజ్ఞశర్మ దయానంద్ గౌడ్‌కు ఈ అవార్డును అందించారు.

– ఆబిడ్స్ జనవరి 29

ప్రతి ఇంటికీ భగవద్గీత

అంబర్‌పేట, జనవరి 29 : నిత్య జీవితంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ ఆదర్శవంతంగా స్ఫూర్తి పొందడానికి భగవద్గీతను చదవడం అలవర్చుకోవాలని భగవద్గీత యూనివర్సల్ ట్రస్ట్ చైర్మన్ కె. ఈశ్వర్‌కుమార్ కోరారు. ఈ మేరకు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భాషలో సరళమైన రీతిలో భగవద్గీత అందరికీ అర్థమయ్యేలా కృషి చేస్తున్నామని చెప్పారు. బాగ్‌అంబర్‌పేటలోని ట్రస్ట్ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 2018 నుంచి ప్రతి ఇంటింటికీ భగవద్గీతను పంపించాలనే సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు భగవద్గీత చేరువకావడం ద్వారా విజ్ఞానవంతులై ఆధ్యాత్మిక విలువలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

ఆసిఫ్‌నగర్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించండి..

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ దాయాబాగ్, జగదాంబనగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో మంచినీటి, సీవరేజీ, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలంటూ సోమవారం వాటర్‌బోర్డు ఎండీ. సి. సుదర్శన్‌రెడ్డిని బీజేపీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భుజేందర్, ముఖేష్, చంద్రశేఖర్, సందీప్, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, శ్రీధర్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 29

లోప్రెషర్ తాగునీటి సమస్యను పరిష్కరించండి

అంబర్‌పేట, జనవరి 29 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో నెలకొన్న మంచినీటి లోప్రెషర్, కలుషిత మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు బి.వెంకటరెడ్డి సోమవారం డీజీఎం విష్ణువర్ధన్‌రావును కలిసి విన్నవించారు. డివిజన్‌లోని సాయిమధురానగర్, ఛే నంబర్ ప్రాంతాలలో కొన్ని రోజులుగా మంచినీరు లోప్రెషర్‌తో సరఫరా అవుతున్నదని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు మిర్యాల శ్రీనివాస్, బాలకృష్ణగౌడ్, గోవిందు అర్జున్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సుల్తాన్‌బజార్, జనవరి 29 : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రూరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర పేరుతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ఆయిస్టర్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగాడేతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టర్ సంస్థ కార్యదర్శి సోహైల్, కోశాధికారి ఆనంద్, సభ్యులు ప్రసాద్, రజిత, భాగ్యశ్రీతో పాటు తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, నిజాం కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కాంగ్రెస్ నాయకుడు గుండు జగదీశ్ బాబు, మారిశెట్టి నర్సింగ్‌రావుల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మాజీ ఎంపీ అంజన్‌కుమార్, అనిల్‌కుమార్ యాదవ్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం దినేశ్, సురేందర శీలం సత్యనారాయణ, బాను, అభిషేక్ కెనేడీ, నరేందర్, కవిత, మధుమతి, అస్లం, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, జనవరి 29

వర్గీకరణ చేపట్టకుంటే బీజేపీని తరిమేద్దాం

చిక్కడపల్లి, జనవరి 29 : ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ చేపట్టకుంటే బీజేపీ పార్టీని తరిమేద్దామని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ, మాదిగ ఉప కులాల సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు శ్రీనివాస్, కొండ్రు మోహన్, పులిజాల గెలువయ్య, మంచాల యాదగిరి, ప్రవీణ్, ఎల్కపల్లి కుమార్, పేర్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 29 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ క్లబ్ అధ్యక్షుడు ఆర్. వివేక్ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య పార్కులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకట్‌స్వామిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు బబ్లూ, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి గంగపుత్ర సంఘం క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆవిష్కరించారు. దీటి రాంచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్‌కె ప్రసాద్, దయానంద్, మల్లేశ్, గంగాధర్, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, నాగిన్ పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జనవరి 29

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం దారుస్సలాంలో టోలిచౌకి, గోల్కొండ, లంగర్‌హౌస్ ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. మౌలిక సదుపాయాలను కల్పించడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 29

ఏరియా ఆస్పత్రిలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవల గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీతతో చర్చించారు.

– మెహిదీపట్నం జనవరి 29

ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

బస్తీ సమస్యలను పరిష్కరించినందుకు గౌలిగూడలోని ప్రభుమిత్ర సేవా సంఘం నాయకులు సోమవారం గోషామహల్‌కు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుమిత్ర సేవా సంఘం అధ్యక్షుడు రమేశ్, నాయకులు రాజు, ఆర్టీసీ రాజు, శేఖర్, రంజిత్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

– ఆబిడ్స్, జనవరి 29

మున్నూరుకాపుల సమస్యలు పరిష్కరించాలి

హనుమంతరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న యువక మండలి ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, సభ్యులు

కాచిగూడ, జనవరి 29: మున్నూరుకాపుల సమస్యలనుపరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని మున్నూరుకాపు యువక మండలి ప్రధానకార్యదర్శి ఎస్.పి. క్రాంతికుమార్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుకు కాచిగూడలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ.. మున్నూరుకాపుల అభివృద్ధి, కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆది అవినాశ్, పాలమూరు రాజేశ్, అరుణ్‌కుమార్, నవీన్‌కుమార్, ఏనుగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాపార్కులో 'వసంతోత్సవం

కవాడిగూడ, జనవరి 29: భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్కులో 'వసంతోత్సవం' 28వ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 6 యోగా సెంటర్లు పాల్గొన్నాయి. 5 గ్రూపులు డ్యాన్స్ పోటీలలో పాల్గొనగా బీ సరోజినీ రామారావు టీంకు మొదటి బహుమతి లభించింది. భారతీయ యోగా సంస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ కులకర్ణి, ఎఎస్ చారీ, సుధాకర్ యాదవ్, డాక్టర్ రాధారాణి బహుమతులు అందజేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

మోతిగల్లీ సెట్విన్ కేంద్రంలో బయో మెడికల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎండీ వేణుగోపాల్‌రావు

చార్మినార్, జనవరి 29 : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా డిమాండ్ ఉన్న కోర్సులను అందించేందుకు సెట్విన్ నిరంతరం ప్రయత్నిస్తుందని సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. వేణుగోపాల్‌రావు అన్నారు. సోమవారం మోతిగల్లీలోని సెట్విన్ ప్రధాన ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా బయో మెడికల్ ఎక్విప్‌మెంట్ నిర్వహణ, మెకానిజం కోర్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సెట్విన్ సంస్థ అత్యధిక ప్రధాన్యత ఇస్తుందని అన్నారు. సెట్విన్ ఆధ్వర్యంలో మరో మూడు కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. బేసిక్ బయో మెడికల్ ఎక్విప్‌మెంట్ టెక్నీషియన్‌తోపాటు ప్లంబింగ్, బేసిక్ ఫైల్ అలారం సిస్టంకు సంబంధించిన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. కోర్సులలో మెడికల్ ఎక్విప్‌మెంట్ రిఫేర్ అండ్ మెయింటనెన్స్‌తోపాటు వైద్య పరికరాలతో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మోతిగల్లీలో మాత్రమే ఈ కోర్సుల శిక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. యువతీయువకులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సెట్విన్ అకౌంట్ ఆఫీసర్ సురేశ్‌బాబు, బయో మెడికల్ ఎక్విప్‌మెంట్ సాంకేతిక శిక్షకులు ఆసిమ్ ఎజాజ్, షేక్‌హుస్సేనుద్దీన్, ఖలీముల్లాతో పాటు పలువురు సెట్విన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్లు రవికి శుభాకాంక్షలు

తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ప్రమాణస్వీరం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లు రవికి తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, జనవరి 29

అన్నదాన వితరణ

సుల్తాన్‌బజార్, జనవరి 29: అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ రోగి సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని టీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షుడు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ నిర్వహించారు.

గడ్డం సోమయ్యకు సన్మానం

భారత ప్రభుత్వం నుంచి పద్మ శ్రీ అవార్డు పొందిన గడ్డం సోమయ్యను సన్మానించిన జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నవీన్ బండారి.

– ఆబిడ్స్, జనవరి 29

శుభాకాంక్షలు

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ అమీర్‌అలీఖాన్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మార్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేశ్, నందగోపాల్, రాజ్‌కుమార్, వేముల రామకృష్ణ పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 29

ఉపకులాల భవిష్యత్తే వర్గీకరణ

కవాడిగూడ, జనవరి 29: మాదిగ, మాదిగ ఉపకులాల భవిష్యత్తే ఏబీసీడీ వర్గీకరణ అని ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకు మహేశ్ మాదిగ, ముషీరాబాద్ నియోజక వర్గం ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగలు అన్నారు. ఈ మేరకు సోమవారం కవాడిగూడలోని తాతానగర్ బస్తీలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు బుర్ర జగదీశ్ మాదిగ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గయోపాఖ్యానం

ముషీరాబాద్, జనవరి 29: సీఎస్ఆర్ కళామందిరం ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన గయోపాఖ్యానం పద్య నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎం. రాజేశ్, పొన్నం శ్రీనివాసరావు, జి.శరత్‌రెడ్డి, అశోక్‌కుమార్, వెంకటాచార్యులు పాల్గొని సినీ నటి శ్రీమణి, జె.పల్లవి, సురభిజ్యోతి తదితరులను సత్కరించారు.

మంత్రివర్గ విస్తరణలో బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలి

కాచిగూడ, జనవరి 29 : సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ఉప ముఖ్యమంత్రి, 5 మంత్రి పదవులు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన బీసీల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, త్వరలో భర్తీ చేయబోయే కార్పొరేషన్లు,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీలలో నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, సుధాకర్, నందగోపాల్, రాజ్‌కుమార్, వేముల రామకృష్ణ, రమాదేవి, శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణనపై బీజేపీ స్పష్టమైన వైఖరి వెల్లడించాలి

చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

కవాడిగూడ, జనవరి 29: బీసీ కుల గణనపై బీజేపీ స్పష్టమైన వైఖరి వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఫిబ్రవరి 8,9 నిర్వహించే బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌తో సహా 22 రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా కులగణన చేపడుతామని స్పష్టం చేశాయని, కానీ ఇప్పటి వరకు కూడా ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న బీజేపీ మాత్రం కులగణనపై తమ వైఖరి వెల్లడించలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మ, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ నర్సుకు సన్మానం

నగరానికి చెందిన సుభాషిణి సంపత్‌కు ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కొండిబా చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈ మేరకు సోమవారం సంపత్ గోషామహల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సుభాషిణి మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో హెడ్‌నర్సుగా రోగులకు సేవలు అందిస్తున్న తనకు ఇటీవల 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవాఅవార్డుకు ఎంపిక కావడం సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు.

– ఆబిడ్స్ జనవరి 29

ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ వార్షికోత్సవం..

నాంపల్లి పబ్లిక్‌గార్డెన్ ప్రాంగణంలోని లలిత కళాతోరణం వేదికపై హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 43వ వార్షికోత్సవం సందర్భంగా ఇపోరియా యాన్ ఎన్ ఛాటింగ్ శీర్షికన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తల్లిదండ్రులను మురిపించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యక్షురాలు ప్రార్థన మణికొండ అధ్యక్షతన జరిగిన సభలో పూర్వ విద్యార్థిని ఐపీఎస్ అధికారిణి డాక్టర్ ఎం. చేతన, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ సోషల్ సైంటిస్ట్ డబ్లు.జి ప్రసన్నకుమార్, కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, ప్రిన్సిపాల్ ఫహ్మిదా, రామాంజుల, ఫాతీమా కాజిమ్, ప్రొఫెసర్ డాక్టర్ టి.సిందూర్ తదితరులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

– తెలుగు యూనివర్సిటీ, జనవరి 29

నేడు ఉచిత వైద్య శిబిరం

రవీంద్రభారతి, జనవరి 29 : ఆవేర్ గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం (నేడు) ఉచిత మేగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆవేర్ గ్రూప్ డైరెక్టర్ జనరల్ రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెగా వైద్య శిబిరానికి సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ వైస్‌ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, ప్రభుత్వ విప్ రామ్ చంద్రానాయక్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. సంస్థ ప్రతినిధులు సంజన, సీతారామయ్య, రమాకాంత్‌రావు, మన్సూర్ అహ్మద్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా కెమికల్స్ నిల్వ చేస్తున్న వారిపై చర్యలు

అబిడ్స్, జనవరి 29 : అనుమతులు లేకుండా అక్రమంగా కెమికల్స్‌ను నిల్వ చేస్తున్న వారిపై అబిడ్స్ పోలీసులు, జీహెచ్ ఎంసీ అధికారులు కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. తిలక్ రోడ్‌లో దుకాణాల యజమానులు లాబొరేటరీస్ పేరుతో దుకాణాలు నిర్వహిస్తున్నారు. అయితే వారికి ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ, ఫైర్ సేఫ్టీ లైసెన్స్‌లు లేవు. దీంత